క్లుప్తంగా

నేడు బూత్ కమిటీ ఎంపిక


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, జెడ్పీటీసీ రవికుమార్

బలిజిపేట: ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో బలిజిపేటలోని వైఎస్సార్‌సీపీ మండల కార్యాలయం వద్ద గురువారం బూత్ కమిటీ ఎంపిక నిమిత్తం పార్టీ నాయకులతో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ కోరారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు తప్పనిసరిగా హాజరై ఎమ్మెల్యే జోగారావు ఇచ్చిన సూచనల మేరకు పార్టీని పటిష్టపరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.రవికుమార్ పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక


సీఐని సన్మానిస్తున్న ఎంపీపీ ప్రమీల, తదితరులు

సాలూరు: పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి. దేముడుబాబును పాచిపెంట ఎంపీపీ బడ్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకుడు పాచిపెంట వీరంనాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేముడుబాబు గతంలో పాచిపెంటలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారని, నిబద్ధత కలిగిన అధికారిగా పేరు సంపాదించుకున్నారని ఎంపీపీ ప్రమీల తెలిపారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

సాలూరు: సంక్రాంతి పండగ నేపథ్యంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ జి. దేముడుబాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సారా, గంజాయి విక్రయించినా, తరలించినా చట్ట ప్రకారం శిక్ష తప్పదన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అవగాహన తప్పనిసరి


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పార్వతీపురంటౌన్: ప్రజలు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండి చుట్టుపక్కల వారిని చైతన్యవంతులుగా చేసి ప్రమాదాలు నియంత్రించవచ్చునని పార్వతీపురం అగ్నిమాపక అధికారి పి. పైడిరాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం పార్వతీపురం పట్టణంలోని పెట్రోల్ బంకుల వద్ద అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రమాదాలకు కారణమయ్యే గాలి, మండే పదార్థం, వేడిలో ఒకదానిని అదుపుచేస్తే ప్రమాదాలు నియంత్రించవచ్చని చెప్పారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తదితర ప్రమాదాలు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేశారు. ఇళ్లలో వంట గ్యాస్ ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలి? నియంత్రించాలనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రమేష్, డి.గోపీమోహన్ కుమార్, టి. త్రినాథ, విద్యార్థులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే నిత్యావసరాలు

- వైఎస్సార్ చేయూత మార్కెట్‌లో రెండు రోజుల్లో రూ.20లక్షల వ్యాపారం
- సంక్రాంతి కానుకగా రూ.1000లకు 12 రకాల సరుకులు

వీరఘట్టం: ఇటీవల వీరఘట్టం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌లో మార్కెట్ కంటే తక్కువ ధరలకే నిత్యావసర సరుకులు విక్రయిస్తుండడంతో ఈ సరుకులు కొనుగోలు చేసేందుకు మహిళలు ఎగబడుతున్నారు. వాస్తవానికి ఈ మార్ట్ ఇంకా ప్రారంభించలేదు. మండలంలోని 1500 గ్రూపులు ఉండగా చాలా మంది మహిళల నుంచి సరుకులు కొనుగోలు చేసేందుకు ఒక్కొక్కరి వద్ద రూ.1000 చొప్పున ముందస్తుగా వసూళ్లు చేశారు. సంక్రాంతి పండగ సమీపిస్తుండడంతో కిలో చొప్పున పంచదార, గోధుమ నూక, కంది పప్పు, గోధుమ పిండి, వేరుశనగ పలుకులు, ఇడ్లీ రవ్వ, బాంబినో సేమియా, శనగ పప్పు, బెల్లంతో పాటు రెండు లీటర్ల ఆధార్ ఆయిల్, విమ్ బార్, తదితర 12 రకాల సరుకులను కేవలం రూ.1000 లకు ఇస్తుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కంటే నాణ్యమైన సరుకులను తక్కువ ధరకు ఇవ్వడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తుగా 2 వేల మంది నుంచి రూ.1000 చొప్పున కలక్షన్ చేయడంతో వారందరికీ ఈ రెండు రోజులు రూ.20 లక్షల విలువ గల సరుకులు ఇవ్వడంతో ఇంత వరకు బిజినెస్ బాగానే ఉందని, ఇక ముందు బ్రాండెడ్‌తో పాటు నాణ్యమైన సరుకులను విక్రయించే ప్రయత్నం చేస్తామని ఏపీఎం శివున్నాయుడు తెలిపారు.

పేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు
- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ


కార్మికులకు నిత్యావసర వస్తువులు, వస్త్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

పార్వతీపురంటౌన్: పేదల సొంతింటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే మాత్రమేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం పురపాలక సంఘం 11వ సచివాలయ పరిధిలో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నర్సిపురంలోని జగనన్న లేఅవుట్లలో స్థలాలు వచ్చిన వారికి ఆ లేఅవుట్ రద్దు కావడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెంకంపేట ప్రాంతంలో గల జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. నాడు అక్కడ ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులందరికీ పట్టాలు చేయించి వార్డుల వారీగా వారిని గుర్తించి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జోగారావు నేరుగా వారి దగ్గరకు వెళ్లి పట్టాలు అందజేశారు. ఎటువంటి వివక్ష, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేసి వారి జీవితాశయం నెరవేర్చినందుకు మీరంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గుర్తుపెట్టుకుని ఆయనను మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి సీఎంగా గెలిపించు కోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి. గౌరీశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, సచివాలయం కన్వీనర్లు సామల లలిత, జక్కు చిన్నంనాయుడు, కౌన్సిలర్ ఆర్.అచ్చంనాయుడు, గృహసారథులు, కార్యకర్తలు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సంవత్సరానికి సరిపడా నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు పంపిణీ చేశారు. సంక్రాంతి కానుకగా మున్సిపల్ కార్మికులకు వస్త్రాలు, కొబ్బరినూనె, సబ్బులు తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగించాల్సిన వస్తువులను ప్రభుత్వం క్రమం తప్పకుండా అందజేస్తుందని చెప్పారు.

జోగింపేటలో లేగదూడల ప్రదర్శన


లేగదూడల యజమానులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ దీనకుమార్, సర్పంచ్ సింహాచలం


ప్రదర్శనకు వచ్చిన లేగదూడలు

సీతానగరం: పశువైద్య శాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. రామారావు మండలంలోని జోగింపేటలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ డాక్టర్ సీహెచ్ దీనకుమార్ మాట్లాడుతూ లేగదూడలు వాటి ఆరోగ్య పరిరక్షణ, పోషణ, వ్యాధినిరోధక టీకాలు, ప్రాముఖ్యాన్ని వివరించారు. లేగదూడల ప్రదర్శనకు సచివాలయం పరిధిలో ఉన్న రైతులు 35 లేగదూడలు, 34 పాడి పశువులతో హాజరయ్యారు. లేగదూడల పెంపకంలో మెలకువలపై నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులకు ఎం.వ కీరునాయుడు, అమరాపు కాశినాయుడు, మర్రాపు సుబ్బినాయుడు ఎంపికైనట్లు డాక్టర్ రామారావు తెలియ జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సింహాచలం, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పి.ఈశ్వరనారాయణ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఎన్.దామోదర్, పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు. లేగదూడల ప్రదర్శన పోటీల్లో విజేతలకు సర్పంచ్ సింహాచలం, డాక్టర్ దీనకుమార్, ఈశ్వరనారాయణ బహుమతులను అందజేశారు.

సామాజిక న్యాయంపై చర్చావేదిక

పాలకొండ రూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్ భాగిదారి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సోషల్ జస్టిస్ (సామాజిక న్యాయం) అనే అంశంపై విద్యార్థుల మధ్య ప్రత్యేక చర్చావేదిక కార్యక్రమాన్ని పాలకొండ, వీరఘట్టం ఎంఈఓలు కె.సోంబాబు, ఆర్. ఆనందరావు నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశిష్టతపై చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను చేపట్టారు. పాలకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కె.ఆదిత్య ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ వీరఘట్టానికి చెందిన జి.దుర్గాప్రసాద్ ద్వితీయ స్థానంలో నిలిచారు. తలవరానికి చెందిన పి.కిషోర్ తృతీయ స్థానం దక్కించుకున్నారు. క్విజ్, చిత్రలేఖనం పోటీల్లో సీతంపేట, భామిని మండలాలకు చెందిన జె.తేజశ్రీ, ఎ.భవ్యశ్రీ, కార్తికేయ, టి.నిహారిక, సంజన కుమారి నిలిచారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు భౌరోతు శంకరరావు, కె.జనార్ధనరావు, ఎం.కుసుమకుమారి, ఎం.శివ కుమార్, ఎ.బాబురావులు వ్యవహరించారు.

థింసా నృత్యంలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ


థింసాలో ప్రతిభ సాధించిన విద్యార్థులు

సీతంపేట: థింసా నృత్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శ్రీకాకుళం ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ఆవరణలో జోన్ వన్ స్థాయి ఇంటర్ స్టేట్, ఇంటర్ యూనివర్సిటీ పోగ్రాంలో జరిగిన పోటీల్లో జానపద నృత్య పోటీల్లో థింసా నృత్యం ప్రదర్శించి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఈ నెల 5వ తేదీ నుంచి 9 వరకు జరిగిన 37వ సౌత్ జోన్ యువభేరీలో ఐదో బహుమతి పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.శ్యామ్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు ఫణికుమారి తదితరులు అభినందించారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సిద్ధం

గుమ్మలక్ష్మీపురం: పెన్షన్‌దారులకు ఎటువంటి సమస్యలున్నా తక్షణ పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని కురుపాం ట్రెజరీ అధికారి శంకరరావు స్పష్టం చేశారు. గుమ్మలక్ష్మీపురం వర్తక సంఘం భవనంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు జి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన లైఫ్ సర్టిఫికెట్ మంజూరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పెన్షన్‌దారులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పెన్షన్‌దారులు కురుపాంకు వచ్చి లైఫ్ సర్టిఫికెట్లు చేసుకోవడం కష్టమని భావించి, పెన్షనర్ల కోసం స్వయంగా పెన్షనర్ల వద్దకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల 43, 44 బూత్‌లకు బూత్‌స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడంలో భాగంగా ఆయా పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో గల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కొత్తవలస ఫంక్షన్ హాల్‌లో సమావేశమై బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం వారికి బూత్ స్థాయిలో ఎలా పనిచేయాలన్న అంశంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో వైఎస్సార్‌సీపీని మరింత పటిష్టపరిచి మరికొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పార్టీ కేడర్ అంతా సమాయత్తం కావాలని మన ప్రాంతం, మన రాష్ట్రం పురోగతి సాధించాలన్నా..మరింత అభివృద్ధి కావాలన్నా కోట్లాది మంది ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా పేద వర్గానికి మరింత న్యాయం చేకూరాలన్నా మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ తప్పక రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ ప్రజానీకానికి తెలిసేలా జగనన్న సైనికులుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, స్థానిక కౌన్సిలర్ మజ్జి నాయుడు, బొత్స ఆనంద్, పి.జయంతి, సచివాలయం కన్వీనర్లు ఎస్.సదానందం, గోగు గాయత్రి, కోఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ


జగనన్న ఆరోగ్యసురక్ష బుక్‌లెట్ అందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పాలనలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అన్నారు. పట్టణంలోని మహంతివీధి సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పేదలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. దీర్ఘకాలిక రోగులకు ఇంటివద్దనే మందులు అందజేయడంతో పాటు మెరుగైన వైద్యం అందించాల్సిన వారిని కార్పొరేట్ ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరామ్, కౌన్సిలర్లు, నాయకులు జర్జాపు సూరిబాబు, గొర్లె జగన్ మోహనరావు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యపరిరక్షణ

- జెడ్పీటీసీ ఎం బాబ్జీ


సీతానగరం: జోగింపేటలో క్రీడాకారులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీడీఓ ప్రసాద్

సీతానగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కీడలు యువకుల్లో ఉత్సాహం, మేధోశక్తి, దేహదారుఢ్యానికి దోహద పడతాయని జెడ్పీటీసీ ఎం.బాబ్జీ అన్నారు. ఈ మేరకు బుధవారం జోగింపేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాలయం, సీతానగరం ఉన్నత పాఠశాల క్రీడా మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు బి.చిట్టిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ వ్యాయమ ఉపాధ్యాయులతో మండల స్థాయి క్రీడలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు, వలంటీర్లు పాల్గొన్నారు.


సీతానగరం ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

గ్రామీణక్రీడా కారులు వెలుగులోకి రావాలి

బలిజిపేట: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకుని వెలుగులోకి రావాలని జెడ్పీటీసీ ఎ.రవికుమార్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పోటీలను ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జగన్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఓ భానుమూర్తి, నాయకులు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.


బలిజిపేటలో మండలస్థాయి పోటీలను ప్రారంభించిన జెడ్పీటీసీ రవికుమార్

అభివృద్ధి పనుల పరిశీలన


గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి మండలంలోని బాలగుడబ గ్రామాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులను కలుసుకుని గ్రామ అభివృద్ధిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సీసీరోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టామని, ఇంకా ఎక్కడైనా అవసరమైతే తప్పక చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీమవరపు కృష్ణమూర్తి, సర్పంచ్ పండు, ఎంపీటీసీలు వంగపండు నీలవేణి, బడే రామారావు, మాజీ సర్పంచ్ మువ్వల సత్యంనాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, యాళ్ల ఈశ్వర ప్రతాప్, మజ్జి శేఖర్, వివిధ గ్రామాల నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌పై విస్తృత ప్రచారం


మాట్లాడుతున్న డాక్టర్ హేమానాయక్

సీతానగరం: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లపై విస్తృతంగా ప్రచారం చేయడం వికసిత్ భారత్ ముఖ్య ఉద్దేశమని అరకు పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ సమన్వయకర్త డాక్టర్ హేమానాయక్ అన్నారు. సీతానగరం మండలంలోని ఎస్. సీతారాంపురం, దయానిధిపురం గ్రామాల్లో బుధవారం జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రజల కోసం వైద్యశిబిరాలు నిర్వహించడం తోపాటు ఉచితవంటగ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలియ జేశారు. అలాగే గ్రామాల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వానికి నివేదించడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో దివ్యాంగురాలికి పింఛన్ అందజేత


చికిత్స పొందుతున్న చిన్నమ్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఎల్లమ్మ

సీతానగరం: పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానుముల్లువలస గ్రామానికి చెందిన దివ్యాంగురాలు చిన్నమ్మికి గ్రామవలంటీర్ కులుమట్ల ఎల్లమ్మ బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుకను అందజేసింది. అనారోగ్యానికి గురైన చిన్నమ్మి చికిత్స పొందుతూ ఇబ్బందులు పడుతున్న సమయంలో జగనన్న ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ సకాలంలో పంపిణీ చేయాలని మార్గదర్శకాలు రావడంతో పార్వతీపురంలో చికిత్స పొందుతున్న లబ్ధిదారు చిన్నమ్మికి వలంటీర్ పింఛన్ అందజేసింది. ఈ సందర్భంగా చిన్నమ్మి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమయంలో పింఛన్ రూ.3 వేలు రావడం, ఆపదలో ఉన్నవారిని కుటుంబ పెద్దగా ఆదుకుంటున్న జగనన్నకు మావంటి వారంతా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసింది.

క్రీడా పోటీలు ప్రారంభం


పార్వతీపురం: క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ బడ్నాన ప్రమీల


సాలూరు: ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, తదితరులు

పాచిపెంట: మండలంలోని పి. కోనవలసలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ బడ్నాన ప్రమీల బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. యువతలో క్రీడా నైపుణ్యం వెలుగుతీసేందుకు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, ఎంపీడీఓ లక్ష్మీకాంత్, తహసీల్దార్ ఎం. రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో..

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలను మున్సిపల్ కమిషనర్ జయరామ్, ఎంపీడీఓ పార్వతి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ నెల 19 వరకు జరగనున్న మండల స్థాయి పోటీల్లో 255 జట్లు పాల్గొంటాయని మున్సిపల్ కమిషనర్ జయరామ్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు..

మక్కువ: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చుట్టారని జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న క్రీడా పోటీలను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులతో కలిసి ఆటలాడారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ ఎ. సూర్యనారాయణ, ఎంఈఓలు సత్యనారాయణ, శ్యామసుందరరావు, వైద్యాధికారి హరికృష్ణ, వెలుగు ఏపీఎం సన్నిబాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.


మక్కువ: క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

పార్వతీపురం మండలంలో..

పార్వతీపురం: మండలస్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈపోటీలను ఆయా జెడ్పీ ఉన్నత పాఠశాలల మైదానాలలో నిర్వహించారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్,బాడ్మింటన్ క్రీడాంశాలలో 15 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు మహిళా, పురుషుల విభాగంలో పోటీలు మండల స్థాయి పోటీలను మండల ప్రత్యేకాధికారులు, మండల అధికారులు పర్యవేక్షించనున్నారు.